5. నీతి రహిత పైశాచిక భటగణ - నిందలు బాయుట యెన్నటికో = ఖ్యాతిగ శ్రీ పర - మాత్మని కొలువున - గట్టిగఁ గుదురుట యెన్నటికో ॥యేసును॥

6. [1]జరయు వ్యాధి సంశోక మరణములు - జొరని చోటుండుట యెన్న టికో = పరిశుద్ధతయును - బరమానందము - ప్రబలు పదము జేరు టెన్నటికో ॥యేసును॥

## 492 పరలోక నిరీక్షణ

రా -కమాసు (చాయ : చూచుచున్నాము నీవైపు) తా-త్రిపుట

[2]వేచియుంటిమి నీ తట్టు - యేసువమేము - వేచి యుంటిమి నీ తట్టు = భాసురఁబుగ మహిమన్ - [3]భాసిల్లురాకకై - నాశతో కరములు - చాచుచు నీవైపు ॥వేచి॥

1. కూడుచుంటిమి యిచ్చట - వేడుకగల - కూటంబులలో - కూర్మితో = [4]గోడులేనిపరమ - కూటంబులలో భక్త - కోటులతో గూడి - పాడుచునిన్ - స్తుతియింప ॥వేచి॥

2. నమ్మియుంటిమి నీ యొక్క - నమ్మకమైన - [5]నెయ్యంపు వాగ్దానములన్ = ఇమ్ముగ [6]దివికేగి - నెమ్మి [7]నెలవులు గట్టి -మమ్ముట దోడ్కొని పోవన్ = నమ్మబల్కిన మీకై ॥వేచి॥

3. [8]వెఱచుచుంటిమి యిచ్చట - తరుచుగగల్గె - కరుకైన స్థితిగతులలోన్ = కరువువేదన భీతి - మరణ దుఃఖములేని - పరమపురమున జేరి - మురియు టెప్పుడొ యంచు ॥వేచి॥

4. నిత్యంబు [9]విలసిల్లెడి - [10]నిశ్చలమైన - శృంగార స్వర్గంబున = ముత్యాల ద్వారమున - నిశ్చింతపోవుచు - బంగారువీధుల - సంచరించుట యెపుడో ॥వేచి॥

5. రంగుగు [11]క్షయధనముల - [12]సంగడిజేరి - భంగంబు పడుచుంటిమి = దొంగలుదోయని - చిమ్మటకొట్టని - తుప్పయిన పట్టని - యక్షయ ధనమునకై ॥వేచి॥

-బూల జాన్

[1]ముదిమి. [2]కనిపెట్టి. [3]ప్రకాశించు. [4]దుఃఖము. [5]ప్రేమగల. [6]పరలోకము. 7నివాసములు. 8భయపడుచుంటిమి. 9ప్రకాశించెడి. 10కదలని. 11నశించెడి. 12స్నేహము. 13నశింపని



# మరణము - పునరుత్థానము

## 493 క్రైస్తవునిమరణము

రా -అఠాణ తా-అట

జీవము పోవగన్ - దేవుని సన్నిధి - జీవుడు చేరున్ ॥జీవము పోవగన్॥

1. పుష్పము రాలగన్ -బాష్పము లేలన్ = బుష్పమువాడిన - [1]బుష్కల ఫలమగున్ ॥జీవము పోవగన్॥

2. [2]నిధన మొందగ - నిద్దుర పోవుటే = రోదనముండదు - బాధముగించెన్ ॥జీవము పోవగన్॥

3. [3]నష్టము భావమై కష్టము దీరున్ = ఇష్టముతో ప్రభు - యింటను జేర్చును ॥జీవము పోవగన్॥

4. పరమున జొరగన్ - హర్షమునొందన్ = మరణము గెల్చిన - సర్వదా జీవించున్ ॥జీవము పోవగన్॥

5. యేసుఁడు లేచెన్ - దాసుఁడు లేచున్ = [4]భాసుర గృహమున - వాసము చేయున్ ॥జీవము పోవగన్॥

- బర్నార్డ్ లూకాస్

## 494 భూస్థాపనము

రా -అసావేరి తా-చాపు

నిదురఁ బోయినట్టి - నీ పాద సేవకుని-సదయుఁడగు తండ్రి - చక్కగా దాచు = సదమలంబగు లోకమున నీ - సదనమందునఁ జేర్చి శుద్ధుల - వదల కెప్పుడు వారితో నీ - పదయుగంబుల సేవఁగోరుచు ॥నిదురఁ॥

1. ఇతఁడీలోకమందు - నీవొసంగిన పని - హితమతి నొనరించె - యేసుని కృపను = సతతమును బాపంబుతోడను - జాల యుద్ధ మొనర్చి బ్రదుకను - నతిముదంబున నీకు నిరతము - నుతు లొనర్చెడు నాశఁబూనుచు॥నిదురఁ॥

[1]అధిక. [2]మరణము. [3]చెడుపులేకుండ. [4]ప్రకాశమైన.